TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 169 ISSUE NO : 169 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | ఆదివారం, నవంబర్ 30 2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-



## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం


**రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత**

**ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**

**మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన**

**మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**

**కర్నూలు,29 :** కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటే కల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెం డు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి మిగతా2లో...



## తీరం దాటనున్న దిత్వా తుఫాన్..

**- ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరిలో రెడ్ అలర్ట్..!**

**అమరావతి,29 :** శ్రీలంకలో విధ్వంసం సృష్టిస్తున్న దిత్వా తుఫాన్ భారత్‌లోని తీర ప్రాంతాలను ముంచెత్త నుంది. రాబోయే 24 గంటల్లో ఈ తుఫాన్ తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లో తీరం దాటనుంది. శ్రీలంకలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టానికి కారణమైన ఈ తుఫాన్ నవంబర్ 30 ఉదయానికల్లా తీరం దాటే అవకాశముంది. మిగతా2లో...

## కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

- కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ
- ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు
- 2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి






## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్**

**ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,నవంబర్ 29:** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని మిగతా2లో...

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

**- అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం - ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు - అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి - ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్**

**హైదరాబాద్,నవంబర్ 29:** డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్‌చేసే మోసగాళ్లు, మనీ మిగతా2లో...






## భూములు అమ్ముకునే కుట్ర

**గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం**

**సిఎం రేవంత్‌పై సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు**

## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

- ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం
- చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు
- వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..


**- 123 మంది దుర్మరణం**




## తిరుమల కల్తీనెయ్యి కేసు

**- మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు**





## తెలంగాణలో రాజకీయ కోలాహలం

**ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**

**హైదరాబాద్,నవంబర్ 29 :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన మిగతా2లో...

## 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ**






## కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

**కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు**

**కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు**

**కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,నవంబర్ 29 :** కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలం గాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీ ఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొం దరు మాట్లాడు తున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ మిగతా2లో...

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్ ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**హన్మకొండ,నవంబర్ 29 :** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమా నాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటిం చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీ క్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృ త్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్‌ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 29 :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

### - మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు

**తిరుమల,నవంబర్ 29 :** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది.

# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు.

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

**బెంగళూరు,నవంబర్ 29 :** కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఇంట్లో ఇవాళ డిప్యూసీ సీఎం డీకే శివకుమార్ బ్రేక్‌ఫాస్ట్ చేశారు. గత కొన్నాళ్ల నుంచి కర్నాటకలో అధికార మార్పిడి జరిగే అవకాశం ఉంటుందని ఊహానాగాలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించు కున్నది. వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు శివకుమార్ సీఎం బాధ్యతలు అప్పగిస్తారన్న వార్తలు వ్యాపిస్తు న్నాయి.ఆ ఇద్దరు నేతల భేటీ కీలకంగా మారింది. డీకే శివకుమార్‌తో ఇవాళ బ్రేక్‌ఫాస్ట్ చేశానని సీఎం సిద్ధరామయ్య తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కావేరి రెసిడెన్స్‌లో సీఎం సిద్ధరామయ్యతో ఉదయం అల్పహారం తీసుకున్నట్లు శివకుమార్ కూడా ట్వీట్ చేశారు. కర్నాటక ప్రభుత్వ ప్రాధాన్య తలు, ముందున్న సవాళ్ల గురించి చర్చించనున్నట్లు ఆ పోస్టులో పేర్కొన్నారు.ఉప్మా, ఇడ్లీ, కేసరీ బాత్ తింటున్న ఆ ఇద్దరు ఫోటోలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అయితే శివకుమార్ వైపు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు కొన్ని విశ్వాస వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే బ్రేక్‌ఫాస్ట్ భేటీలో శివ-సిద్దు ఫార్ములా బయటకు వస్తుందని కొందరు భావిస్తున్నారు.అధికార మార్పిడి జరిగే వరకు మాత్రం ఇద్దరు నేతలు తమ పదవుల్లో కొనసాగనున్నారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళు న్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# తీరం దాటనున్న దిత్వా తుఫాన్..

(మొదటి పేజీ తరువాయి)

అందుకని ఈ రెండు రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతానికి భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ ప్రస్తుతం ఉత్తరం, వాయువ్యం దిశగా దూసుకొస్తుంది. దాంతో.. తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు భారీ వర్ష సూచన పొంచి ఉంది. నవంబర్ 30న దిత్వా తుఫాన్ తీరం దాటనున్న నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరిలో జాతీయ విపత్తు నియంత్రణ బృందాలు రంగంలోకి దిగాయి.

# శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..

**శ్రీలంక,నవంబర్ 29 :** దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు.శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

# భూములు అమ్ముకునే కుట్ర

**సిద్దిపేట,నవంబర్ 29 :** గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు.

# రిపోర్టర్ నర్సింగ్ రావును పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి






**నమస్తే భారత్,శంషాబాద్:** గుండెపోటు కారణంగా శంషాబాద్‌లోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 6 రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి శనివారం పరామర్శించారు.నర్సింగ్ రావు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న సబితా ఇంద్రారెడ్డి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాత్రికేయులు సమాజానికి చేస్తున్న సేవ ఎంతో ముఖ్యమని, నర్సింగ్ రావు లాంటి క్రియాశీలక రిపోర్టర్ త్వరగా కోలుకుని తిరిగి విధుల్లోకి రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సబితా ఇంద్రారె డ్డితో పాటు మాజీ జెడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, మాచర్ల మోహన్ రావు తదితర భారత రాష్ట్ర సమితి నేతలు కూడా ఆసుపత్రికి వెళ్లి నర్సింగ్ రావును పరామర్శించారు. పార్టీ తరపున ఆయన చికిత్సకు అవసరమైన తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. నర్సింగ్ రావు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# కాంగ్రెస్ మహిళా నేతల పై బహిష్కరణ వేటు

**నర్సంపేట నవంబర్ 29(నమస్తే భారత్ ) :** ఎన్నికల వేళ అధికార పార్టీకిచెందిన ఇద్దరు మహిళా నేతల పై బహిష్కరణ వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది. నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ చిలువేరు. రజనీ భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తక్కళ్లపల్లి ఉమాను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ప్రకటన విడుదల చేశారు. కొన్ని రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే వారిద్దరికీ నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఇకనుండి పార్టీకి గానీ, పార్టీ కార్యక్రమాలతో గానీ వీరికి సంబంధం లేదని స్పష్టం చేశారు.




# జర్నలిస్ట్ కుటుంబాన్ని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట నవంబర్ 29 (నమస్తే భారత్ ) :**
ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ ఆకారం మల్లేశం మాతృమూర్తి కీర్తిశేషులు ఆకారపు లక్ష్మీనరసమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. కాగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి , లక్ష్మినరసమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# "నారాయణపేట జిల్లా గడ్డమీద దద్దరిల్లిన దీక్షా దివస్" కార్యక్రమము

**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్** నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ శాసనసభ్యులు,చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి మరియు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉద్యమ కారులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.నవంబర్ 29, 2009 ఇది యావత్తు తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచిత మైన రోజు.కేసిఆర్ చచ్చుడో.తెలంగాణ వచ్చుడో అని గర్జించి కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన చారిత్రాత్మకమైన రోజు,14 ఏళ్ల సుదీర్ఘమైన మలిదశ ఉద్యమం సాకారమైన రోజు.చావును సైతం లెక్క చేయకుండా కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడడం ఫలితంగా, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు కారణంగా, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు,రిటైర్డు ఉద్యోగులు వంట వార్పు,రైల్ రోకో, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి మరెన్నో ఉద్యమాలు చేయడం కారణంగా చేసేది ఏమీలేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది.2004 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకొని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం వల్లనే 2004 నుంచి 2014 వరకు వందల మంది విద్యార్థులు, ఎంతో మంది ఉద్యోగులు ఆత్యహత్యలు చేసుకోవాల్సి వచ్చింది. తొలిదశలో ఎంతో మంది పోరాడినా, మలిదశ ఉద్యమం చేపట్టి చావును సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుక రావడమే కాకుండా, పదేళ్ళ పాటు దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసిఆర్ గారు యావత్తు నాలుగున్నర కోట్ల మంది ప్రజానికానికి తెలుసు.అలాంటి మహానీయుడైన కేసిఆర్ ని ప్రతినిత్యం పూజించినా తప్పు లేదు.మళ్ళీ ఒక్కసారి ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకోవాల్సిన అవసరం నెలకొంది.తదుపరి ఉద్యమ నాయకులకు శాలువ, పూలమాలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మండల, గ్రామా కమిటీ సభ్యులు, యువ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# విజయవంతమైన రక్తదాన శిబిరం






**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరిస్తూ నారాయణపేట జిల్లా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బజరంగ్దళ్ తెలంగాణ ప్రాంత సంయోజక్ శివరాములు, బిజెపి సీనియర్ నాగురావు నామాజీ, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణం పోసిన వారం అవుతామన్నారు. యువత స్వచ్ఛదంగా రక్త దాన శిబిరాల్లో పాల్గొని రక్త దానం చేయాలన్నారు. రక్తదాన శిబిరంలో భాగంగా 60 యూనిట్ల రక్తం సేకరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు మురళి భట్టడ్, కార్యదర్శి ప్రవీణ్, వడ్ల శ్రావణ్ విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పార్టీ నాయకులు నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక

## - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**ఖానాపురం నవంబర్ 29 ( నమస్తే భారత్ ) :**
ఖానాపురం ,నర్సంపేట మండలాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు కలిసి చర్చించి ఖరారు చేయాలన్నారు.ఎక్కువ మంది పోటీదారులు ఉన్నా,అందరినీ కూర్చోబెట్టి గ్రామాభివృద్ధి సామర్థ్యం, ప్రజల ఆశీస్సులు, రిజర్వేషన్‌లను పరిగణలోకి తీసుకుని ఉత్తమ అభ్యర్థిని సర్పంచ్‌గా ఖరారు చేయండని సూచించారు. అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారని, సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మరియు మెడికల్ కాలేజీ బిల్డింగ్ ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, దుగ్గొండి మండలం తొగ్గరాయి ఆర్ అండ్ బీ రోడ్డు నుండి పొనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు , కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని అన్నారు. గ్రామా ల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను నియమి ంచమించడం జరిగింద న్నారు. అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్ధ పాలనకు బుద్ధి చెప్పాలి

## - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**ఖానాపురం నవంబర్ 29 ( నమస్తే భారత్ ) :**
కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనకు స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఖానాపురం మండలం , నర్సంపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం రెడ్డి ఫంక్షన్ హాల్ , వాసవి కళ్యాణ మండపం లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులను రద్దుచేసినా కాంగ్రెస్ పార్టీకి రానున్నా ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.బీఆర్ ఎస్ కేసీఆర్ ప్రభుత్వంలో శాసన సభ్యుడిగా నేను తెచ్చిన నిధులనే ముఖ్యమంత్రి 5న నర్సంపేటలో శంకుస్థాపనలు, భూమి పూజలు చేయబోతున్నాడన్నాడు. 183 కోట్లతో నర్సంపేటలో మెడికల్ కళాశాలను మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తో శంకుస్థాపన చేయించడం జరిగిందని విమర్శించారు. నర్సంపేటలో జిల్లా హాస్పిటల్ పూర్తిచేశాను, కళాశాలను నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పట్టణ అభివృద్ధికి సరిపడ కోట్ల రూపాయల నిధులు నిల్వ ఉన్నవి రెండు సంవత్సరాలుగా అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారన్నారు.తండాలను, పల్లెలను,గ్రామాలను అభివృద్ధి చేసిన బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెండు సంవత్సరాలుగా గ్రామాలను,పట్టణాలను కాంగ్రెస్ నాయకులు విధ్వంసం చేశారన్నారు. ఆరు గ్యారెంటీలు 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసంచేసి అసెంబ్లీ ఎన్నికలలో గెలిచింది.నర్సంపేటలో మరోసారి అబివృద్ధి పేరుతో మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నది ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. నియోజక వర్గం అభివృద్ధికి నేను తెచ్చిన నిధులను ఖర్చుచేయలేని అసమర్థులు కాంగ్రెస్ నాయకులని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీకి ఎజెండా లేదు.గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అసమర్థ పాలనను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలి. కెసిఆర్ పాలనాలో గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మండల పార్టీ నాయకులు గ్రామాల నాయకత్వాన్ని సమన్వయం చేసి అత్యధిక గ్రామాలలో విజయాన్ని సాధించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి, మండల ఎన్నికల కన్వీనర్ ,మండల కార్యదర్శి, మాజీ ఎంపీపీ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అన్ని గ్రామాల అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

ఆదివారం,
నవంబర్ 30, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ప్రాథమిక వైద్యశాలను,అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ





**తుగ్గలి:( నమస్తే భారత్)** తుగ్గలి కేంద్రమైన తుగ్గలి లో గల తుగ్గలి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను, అంగన్వాడి కేంద్రాన్ని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ శనివారం రోజున తనిఖీ చేశారు.తుగ్గలి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సమావేశం అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి వైద్యుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ప్రభుత్వ ఉచిత మందులను,రక్త పరీక్ష నమూనా కేంద్రాన్ని,వ్యాక్సినేషన్ గదులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే మెరుగైన సేవలం దించాలని తెలియజేశారు. అనంతరం తుగ్గలి లోని బీసీ కాలనీలో గల అంగన్వాడి కేంద్రం 2ను పరిశీలించారు.గర్భవతులకు, బాలింతలకు మరియు చిన్నారులకు ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి తహసిల్దార్ రవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, మెడికల్ ఆఫీసర్లు రోజా రమణి,అమర్నాథ్, ఫారం సిస్టర్ రమేష్,ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి,ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం

**- రైల్వే స్టేషన్ సమీపంలో బోల్తా పడిన కర్ణాటక ఆర్టీసీ బస్సు.**







**తుగ్గలి:(నమస్తే భారత్)** కర్నూల్ జిల్లా రిపోర్టర్ చిప్పగిరి రాము: తుగ్గలి మండల పరిధిలోని గల రైల్వే స్టేషన్ సమీపము నందు బెంగళూరు నుండి మంత్రాలయం కు వెళ్తున్న కేఏ 43 ఎఫ్ 0834 కర్ణాటక ఆర్టీసీ బస్సు బోల్తా పడింది.శనివారం రోజున ఉదయం 5:30 గంటల సమయమప్పుడు డ్రైవర్ బస్సును అదుపు చేయలేక పక్కన ఉన్న పొలాలలోకి వెళ్లి బోల్తా పడింది.బస్సులో 29 మంది ప్రయాణికులు ఉండగా, ఇద్దరికీ స్వల్ప గాయాలైనట్లు రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు.ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని వారు తెలియజేశారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితులను చక్కదిద్దారు. ఎవరికి ఇటువంటి ప్రమాదం జరగలేదని, స్వల్ప గాయాలైన వారిని పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలియజేశారు.బస్సులో ప్రయాణిస్తున్న బెంగళూరుకు చెందిన కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు వారు తెలియజేశారు.

# పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం



**తుగ్గలి:(నమస్తే భారత్)** కర్నూలు జిల్లా రిపోర్టర్ చిప్పగిరి రాము: పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా రెవెన్యూ అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.శనివారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు మాట్లాడుతూ ప్రజలందరూ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలి యజేశారు.ప్రస్తుత సమాజంలో ప్రతి పౌరునికి గల హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన తెలియజేశారు.ప్రతి ఒక్కరూ హక్కులపై మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కాశీ రంగస్వామి, వీఆర్వో గోపాలకృష్ణ, జొన్నగిరి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్,జొన్నగిరి పోలీస్ సిబ్బంది, సిఆర్పి నాగేష్,జొన్నగిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా దివ్యాంగుల ఆటల పోటీలు





**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లా మహిళా,శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు %ఽ% ట్రాన్స్ జెండర్ల సాధికారత సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. జీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.దివ్యాంగులకు ఉల్లాసం,ఆత్మస్థైర్యం కల్పించడం కోసమే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, దివ్యాంగులు అధికఇ సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయిలో నైపుణ్యం చూపాలని ఆకాక్షించారు.జిల్లాలో ప్రతిభ చూపిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జిల్లా తరపున పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దివ్యాంగులు ఉత్సాహంగా ఈ క్రీడల్లో పాల్గొని తమలోని క్రీడా నైపుణ్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సీ డీ పీ వో జయ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహకారంతో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వికలాంగులు ఐకమత్యం తో ఆనందంగా పోటీలలో పాల్గొనాల ని కోరారు. గెలిచినా..ఓడినా అందరూ సమానమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్. ఆర్.ఓ సాయి, డీ డబ్ల్యు ఓ సిబ్బంది, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ గౌడ్, అజీజ్ ఖాన్, కాశప్ప, రాధా, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# పీజేటీఎస్ఏయూలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రంగు దేవయ్య ఉద్యోగ విరమణ



**నమస్తే భారత్ రాజేంద్రనగర్,నవంబర్ 29) :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ (టీచింగ్)గా విధులు నిర్వర్తిస్తున్న రంగు దేవయ్య శనివారం (నవంబర్ 29, 2025) ఉద్యోగ విరమణ చేశారు.?విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈ. సిహెచ్. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని దేవయ్యను శాలువాతో, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.?ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ, ఉద్యోగులు అంకితభావం మరియు నిబద్ధతతో పనిచేస్తే ఏ సంస్థ అయినా మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. సుదీర్ఘకాలం పాటు విశ్వవిద్యాలయానికి దేవయ్య అందించిన సేవలను ఆయన కొనియాడారు. తోటి ఉద్యోగులు కూడా దేవయ్య చేసిన సేవలను స్మరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.?ఉద్యోగ విరమణ చేసిన రంగు దేవయ్య మాట్లాడుతూ, తన 31 ఏళ్ల సర్వీసులో ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో తనకు సహకరించిన తోటి ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం జాయింట్ రిజిస్ట్రార్ డి. శివాజీ, దేవయ్య కుటుంబ సభ్యులు, పలువురు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు.

# ఇంటర్నేషనల్ ఎగ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ గ్రహీత చిట్టూరి జగపతి రావు మరణం పౌల్ట్రీ రంగానికి తీరని లోటు

**- షాద్ నగర్ పౌల్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన పౌల్ట్రీ రైతులు**



**నమస్తే భారత్ షాద్ నగర్ నవంబర్29:**పౌల్ట్రీ పితామహుడు, నెక్ వ్యవస్థాపకులు మరియు శ్రీనివాస హేచరీస్ అధినేత చిట్టూరి జగపతి రావు ఈ రోజు ఉదయం మరణించారు. వారి మరణం పౌల్ట్రీ రంగానికి తీరని లోటని షాద్ నగర్ పౌల్ట్రీ ఫెడరేషన్ అభిప్రాయ పడింది. షాద్ నగర్ పౌల్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంపీ శేషయ్య నగర్ లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% భారతదేశంలో పౌల్ట్రీ పరిశ్రమను స్థాపించిన వారిలో ఒకరు అని, శ్రీనివాస హేచరీస్ గ్రూప్ చైర్మన్ గా ఆయన 2023లో ఇంటర్నేషనల్ ఎగ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న మొదటి ఆసియా వ్యక్తి గా నిలిచారని, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్ ఈ సి సి) వ్యవస్థాపకులలో ఒకరు. భారతదేశంలో పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు అని, షాద్ నగర్ తో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు కొర్రపాటి శ్రీనివాసరావు, మక్కపాటి మల్లేశ్వర్ రావు, బండారుపల్లి నాగేశ్వర్ రావు, నువ్వుల నాగేశ్వర్ రావు, బొల్లినేని కోటేశ్వర్ రావు, కొత్త ప్రభాకర్, పేరం అనిల్ కుమార్, యర్రగుంట్ల శ్రీనివాస్ రావు, రాంబాబు, కూకట్ల సత్యనారాయణ, సాంబయ్య, ఆనంద్, హనుమంతు, శ్రీను, సింగారావు, వెంకట స్వామి, కక్ష్మీనారణరా యణ, ప్రసాద్, నరసింహారావు, సిద్దార్థ, వంశీ పాల్గొన్నారు.

# వికాస్ పాఠశాలలో వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలు





**నమస్తే భారత్ :-తొర్రూరు**
పట్టణంలోని వికాస్ పాఠశాలలో శనివారం వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు అనేక రకాల కూరగాయలను మొసలి, వినాయకుడు,పుట్టగొడుగులు,ఎడ్ల బండి, విమానం, పూల మొక్కలు ఎలుక, కుందేలు, ఫ్లవర్ బాస్కెట్ వివిధ రకాల పుష్పాలు వంటి అనేక ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు.ప్రదర్శించిన కూరగాయల యొక్క ప్రాముఖ్యత,వాటిలో ఉండే విటమిన్స్, మినరల్స్ ని చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్యకరమైన అంశాల పట్ల అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికి తీయడానికి మా పాఠశాలలో నిరంతర కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి,శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు,వైస్ ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట తండా సర్పంచ్ పదవికి నామినేషన్ శాఖలు వేసిన పాత్లావత్ శారద

**- ఒక్కసారి ఆశీర్వదించండి. అభివృద్ధి పరుగులు పెట్టిస్తా**



**నమస్తే భారత్ షాద్ నగర్ నవంబర్29:**జిల్లెడ్ చౌదరిగూడ మండలం చింతకుంట తండా గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సర్పంచ్ పదవికి పాత్లావత్ శారద అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. శారద తో పాటు ఆమె కుమారుడు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ కూడా నామినేషన్ ప్రక్రియలో పాల్గొని మద్దతు తెలిపారు. బి వి నామినేషన్ దాఖలు అనంతరం శారద మాట్లాడుతూ...గ్రామంలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవే మా లక్ష్యం. చింతకుంట తండా గ్రామపంచాయతీ, మెట్టుగడ్డ తాండ.గోలబండ తండా వేపకుచ్చ తాండ సంపూర్ణ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని చెప్పారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని వివరించారు.చింతకుంటలో నామినేషన్ దాఖలు సందర్భంగా ఉత్సాహం నెలకొంది. ప్రజల ఆశలు అభీష్టాలకు నిలువెత్తు ప్రతినిధిగా నిలుస్తామన్న నమ్మకంతో పాత్లావత్ శారద ముందుకు సాగుతున్నారు.గ్రామ అభివృద్ధికి తాము ఓటుతో పాలుపంచుకుంటామని గ్రామస్థులు బారీగా మద్దతు తెలుపుతున్నారని స్పష్టం చేశారు.ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.యువత, మహిళలు, రైతుల సమస్యలు పరిష్కారమయ్యేలా గ్రామ పాలన ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసి, ప్రజల కోసం పని చేసే నిక్కసైన అభ్యర్థి శారద అభ్యర్థి అని ఆశాభావం వ్యక్తం చేశారు.నామినేషన్ దాఖలు సమయంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, స్థానిక నాయకులు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి





**నమస్తే భారత్ :-తొర్రూరు** సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జిఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప,అనిల్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల సహకారంతో డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు. కస్తూర్బా పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలకు రూ. 6 వేల విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తో కలిసి అన్న ప్రసాద వితరణ చేపట్టారు .లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్య పరీక్షల కోసం రూ.5 వేల విలువగల పరికరాలను అందజేశా రు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సేవా తరుణి ఆధ్వర్యంలో అద్భుతమైన సేవలను అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి నేతృత్వంలో కార్యవర్గ ప్రతినిధులంతా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం. ప్రశంసనీయ మన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని, దానికి స్థానికులు. చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవ చేసే వారికి స్థానికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్యాబినెట్ నెంబర్ డాక్టర్ నాగవాణి, కోశాధికారి వేముల మంజుల, ప్రతినిధులు తల్లాడ హీరదర్, బిజ్జాల సోమయ్య,రేవూరి శ్రీనివాస్, ధరావత్ విమల,రేణుక దేవి,చలువాది. సత్యనారాయణ,అనుపమ వంశీ ఉమారెడ్డి,వినయ్, మౌనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



**నమస్తే భారత్ :-తొర్రూరు** పదిలో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలని జీఈసీఓ విజయకుమారి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను శనివారం జి ఈ సి ఓ సందర్శించారు. స్టోర్ రూమ్, వంటగది, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అసంపూర్తి పనులు పరిశీలించి సూచనలు చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎస్ ఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జి ఈ సి ఓ మాట్లాడుతూ. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బి. శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు


# సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి సీఎం రావడం హాస్యాస్పదం

**- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**ఖానాపురం ,నవంబర్ 29 (నమస్తే భారత్ ) :** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి ,జిల్లా , నియోజకవర్గం తిరిగే దౌర్భాగ్యస్థితి రావడం హాస్యాస్పదమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఖానాపురం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ హాజరయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వార్డు సభ్యులు, సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి నర్సంపేటకు ముఖ్యమంత్రి రావడం హాస్యాస్పదం అని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో అడుగుపెట్టే అర్హత రేవంత్ రెడ్డికి లేదని గతంలో ప్రకటించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ రోజు ఏ ఒప్పందంతో నర్సంపేటలో అడుగుపెడుతున్నాడో ప్రజలకు చెప్పాలన్నారు. రైతులకు, మహిళలకు, వృద్ధులకు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చినంకనే ముఖ్యమంత్రి నర్సంపేటలో అడుగుపెట్టాల న్నారు. రెండు సంవత్సరాలుగా నర్సంపేటలో ఆగిన అభివృద్ధికి బాధ్యులెవరో చెప్పాలన్నారు. రెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గం లోని పట్టణాలను, గ్రామాలను ఎమ్మెల్యే నాయకత్వంలో స్థానిక నాయకులు విధ్వంసం చేస్తున్నారన్నారు. బీఆర్ ఎస్ పార్టీ స్థానిక నాయకత్వానికి,పార్టీ కార్యకర్తలకు భయపడి, గెలవలేమని ముఖ్యమంత్రితో నర్సంపేటలో వార్డు సభ్యులు, సర్పంచ్ ఎన్నికలలో ప్రచారం చేపిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నర్సంపేట వచ్చే సందర్భంగా నర్సంపేట ప్రజల పక్షాన నేను అడుగుతున్నాను ఈ రెండు సంవత్సరాల కాలంలో నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏం ఒరగబెట్టిందో ప్రకటన చేసినాకనే నర్సంపేటలో అడుగు పెట్టాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 2500 రూపాయలు అని అన్నారు. 60 వేల రూపాయలు అయింది 24 నెలల కాలంలో ఈ 60 వేల రూపాయలు ప్రతి అక్కకు చెల్లెకు అకౌంట్లో వేసిన తర్వాతనే నర్సంపేట గడ్డమీద అడుగు పెట్టాలి. రైతులకు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశావు పాకాల అభివృద్ధి పనులను కాకుండా చేశావు తెలంగాణ రైతులను, నియోజకవర్గ రైతులను బోనస్ పేరుతో బోగస్ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. రైతు భరోసా,రుణమాఫీ, బోనస్ లో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మహిళలకు ,యువకులకు,విద్యార్థులకు నిరుద్యోగుల కు, వృద్ధులకు ఇచ్చిన హామీలు అమలు చేసిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ఓట్లు అడగాలిరైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారు. సరైన సమయంలో రైతులకు యూరియా అందక పంటల దిగుబడి తగ్గి రైతులు పంట నష్టపోవడం జరిగింది. పంట నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎకరాకు 25000 ఇవ్వాలి. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి జిల్లా నియోజకవర్గ తిరిగే దౌర్భాగ్యస్థితికి వచ్చిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ , మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీపీ,మండల పార్టీ బాధ్యులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, మహిళా సంఘం అధ్యక్షురాలు యూత్ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపాలగిరిలో బీజేపీ బీఆర్ఎస్‌కు భారీ దెబ్బ
# తొర్రూరు మండలంలో కాంగ్రెస్ పక్షం బలపడింది.



**నమస్తే భారత్:-తొర్రూరు**మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలం గోపాలగిరి గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మరపు యకయ్య, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మరపు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు ధర్మరపు మహేష్, ధర్మరపు నరేష్, యాకుబ్ పాషా, మహిళా నాయకులు ధర్మరపు విజయ, అనూష గార్లు ఆ పార్టీలకు రాజీనామా చేసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరికలు చేసిన వారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ ఝాన్సి రాజేందర్ రెడ్డి చేస్తున్నారు అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**- టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**
**- ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**
**నమస్తే భారత్ :-తొర్రూరు**







స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాజేందర్. రెడ్డి. స్పష్టం. చేశారు. మండలంలోని వెల్లికట్ట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బందు రవి, మాజీ ప్రధాన కార్యదర్శి యాకయ్యతో పాటు 10మంది బిఆర్ఎస్ నాయకులు,గోపల గిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారపు యాకయ్య, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు ధర్మారపు మహేష్, ధర్మారపు నరేష్, యాకూబ్ పాషా, మహిళ నాయకురాలు ధర్మారపు విజయ, అనూష, హచ్చు తండా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బిక్షపతి లతోపాటు100మందికి పైగా బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి మరింత పరుగులు పెట్టాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలనే ఉద్దేశంతో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరడం స్వాగతించదగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 23 నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులే పంచాయతీ ఎన్నికల్లో తమకు అంతులేని బలాన్ని ఇస్తాయని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా చెప్పని అనేక అంశాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే బీఆర్ఎస్ పతనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని. పరిస్థితి. ఏర్పడిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు అఖండ విజయం సాధిస్తారని తెలిపారు. అంకిత కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు అంకిత భావంతో కృషి చేయాలని, గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు,కాంగ్రెస్ సీనియర్ ఎన్ ప్రవీణ్ రావు, గంజి విజయపాల్ రెడ్డి, ఆయా గ్రామ అధ్యక్షుడు దేవేందర్ రాజు, బానోత్ శ్రీనివాస్ నాయక్, చింతకుంట లక్ష్మణ్,నాయకులు ఎక్కటి పెద్ద నాగిరెడ్డి,వాసు రెడ్డి, మహబూబ్ రెడ్డి,కర్ర కరుణాకర్ రెడ్డి,దేశగాని బిక్షపతి,వీరమనేని రమేష్,బానోత్ వీరన్న నాయక్,అమర్ సింగ్, పాండ్యా,బుజ్జమ్మ,పెద్ద వీరన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గీతాంజలి స్కూల్ ప్రతిభ



**నర్సంపేట నవంబర్ 29 ( నమస్తే భారత్ ) :** జిల్లా స్థాయిలో జరిగిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని కే అభిజ్ఞ వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు అనే అంశంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ రాయిని కరిగిస్తే వజ్రం కనిపిస్తుంది దానికి సాన పెడితేనే విలువ పెరుగుతుంది అనే విధంగా విద్యార్థుల యొక్క అభిరుచిని గుర్తించి అటువైపు వారిని మళ్లించడమే గురువుల యొక్క లక్ష్యం అని అన్నారు. పాఠశాల అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాదు పుస్తకాలను దాటి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో గీతాంజలి విద్యాసంస్థ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. రాజేష్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సమాజంలో ఎప్పుడూ అవకాశాలు కనిపిస్తూనే ఉంటాయి. వాటికి ఎదురెళ్లి సాధించగల ప్రతిభ ఉన్న విద్యార్థులు వారి గమ్యాలను చేరుకోవాలన్నారు. ఇదేవిధంగా కష్టపడి ఉన్నత శిఖరాలు సాధించాలని తెలియజేశారు. బహుమతి సాధించిన విద్యార్థినిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.


# శ్రీశైలం బ్రహ్మారాంబిక మల్లికార్జున స్వామి దర్శించుకున్న భక్తులు



**నమస్తే భారత్ :-హైదరాబాద్** నా గౌరవనీయ స్నేహితులు నేను కలిసి శ్ శ్రీశైలం బ్రహ్మారాంబిక మల్లికార్జున స్వామి వారి పవిత్ర పూజా అమృతవర్షం కురిపించిన భక్తిమయ దర్శనం పొందాము. ఆలయ కమిటీ వారి అద్భుతమైన ఆతిథ్యంతో ఉదయాన్నే మా సమూహాన్ని ఘనంగా స్వీకరించి, వీఐపీ ఫోటో కాల్, స్వామి స్పర్శ దర్శనం, స్పర్శ దర్శనం ద్వారా దివ్య అనుభూతి, మహా పరమానందాన్ని మాకు అందించారు. ఈ జ్యోతిర్లింగ క్షేత్ర మహిమలో మునిగి మెరిగిన ఆ దర్శనం మా జీవితాల్లో శాశ్వత ఆనందాన్ని ప్రసాదించింది ప్రయాణ మార్గంలోనే శ్రీశ్రీ సాక్షి గణపతి స్వామి వారిని, శ్రీ మైసగంటి మైసమ్మ తల్లిని గౌరవపూర్వకంగా దర్శించుకొని, వారి కరుణామయ ఆశీర్వాదాలను సొంతం చేసుకున్నాము. ఈ పవిత్ర స్థలాల సాన్నిధ్యంతో మా ప్రయాణం మరింత మంగళమయమైంది. శ్రీశైల మల్లికార్జున స్వామి వారి అపార మహిమకు, ఆర్భాట పూజలకు మా హృదయపూర్వక పరమానంద ఆశీర్వాదాలు శ్రీశైలమల్లికార్జున స్వామికి జై భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి చరణారవిందాల పాదపద్మాలు మమాస్తు ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, సతీష్ కుమార్, విజయ్ కుమార్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- భీమారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి జోష్ణ రాఘవేందర్ గౌడ్**
**- సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జోష్ణ రాఘవేందర్ గౌడ్**



**నమస్తే భారత్ షాద్ నగర్ నవంబర్29:**భీమారం గ్రామ సర్పంచ్ గా ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని జోష్ణ రాఘవేందర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం భీమారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా జోష్ణ రాఘవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులతో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పేదవారి కలను నేరవేర్చడమే ముఖ్య ఉద్దేశంగా భావించి నామినేషన్ వేస్తున్నట్టు తెలిపారు

## తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధం)



**సమస్తే భారత్ షాద్ నగర్ నవంబర్ 29:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మూడవ మహాసభ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ. విరాహత్అలీ హాజరవుతున్న సందర్భంగా షాద్ నగర్ జర్నలిస్టుల ఆయనకు స్వాగతం పలుకుతూ శాలువా పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పైన డిసెంబర్ 3వ తేదీన మహా ధర్నా గురించి చర్చించారు. అదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గ ప్రింట్ మీడియా అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర మాట్లాడుతూ. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అంటే నే జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న యూనియన్ అని కొనియాడారు. 3వ తేదీన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ నాయకులను కోరారు. డిసెంబర్ మూడో తేదీన మహా ధర్నా చేపడుతున్న కరపత్రాన్ని విడుదల కార్యక్రమాన్ని త్వరలోనే అందరం కలిసి విడుదల చేస్తామని తెలిపారు
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్, ఇలియాస్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సంయుక్త కార్యదర్శిలు అల్వాల దర్శన్ గౌడ్, జగన్, సవాల రాజు,సమీ, శ్రావణ్ కుమార్ గౌడ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# బసవపున్నయ్యను టీడబ్ల్యూజేఎఫ్ జనరల్ సెక్రటరీగా పరిగనించొద్దు

**- ప్రభుత్వానికి ,అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల ఫిర్యాదు**

**హైదరాబాద్ నవంబర్ 29 ( నమస్తే భారత్ ) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నుంచి తొలగించబడిన బసవపున్నయ్యను ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పరిగణించ వద్దని పలువురు టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు ప్రభుత్వా నికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బసవపున్నయ్యను ఇటీవల సంఘం నుంచి శాశ్వతంగా తొలగించామని, అయినప్పటికీ అతను ఇంకా తాను ప్రధానకార్యదర్శినని చెప్పుకుంటున్నాడని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులు రాష్ట్ర కార్మిక శాఖ కమీషనర్ కు, సంయుక్త కమీషనర్, రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ లకు, మీడియా అకాడెమీ కార్యదర్శి లకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. తమ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న బసవపున్నయ్య చాలా రోజులుగా పలు అవకతవకలు,అక్రమాలకు సంఘం నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్న ందున ఈనెల 15న రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ,కౌన్సిల్



సమావేశంలో అతనిని సంఘం నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. సంఘం బైలా ప్రకారం రెండు సంవత్సరాలకు ఒక సారి రాష్ట్ర మహాసభ(జనరల్ బాడీ మీటింగ్), ఎన్నికలు జరగాల్సి ఉండగా, రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిపోయి ఏడాది కావస్తున్నప్పటికి జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా, ఎన్నికలు జరపకుండా జనరల్ సెక్రటరీ జాప్యం చేశారని, రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఐదారు నెలలుగా జనరల్ సెక్రటరీకి చాలా సార్లు చెప్పినప్పటికీ అతను పట్టించుకో లేదని అన్నారు. చివరికి గత సెప్టెంబర్ 22న జనరల్ సెక్రటరీకి అధ్యక్షుడు లిఖిత పూర్వక నోటీస్ పంపారని, ఆ నోటీసుకి జనరల్ సెక్రటరీ నుంచి ఎటువంటి సమాధానం రాలేదని, తిరిగి అక్టోబర్ 23న మరో లిఖిత పూర్వక నోటీసు పంపడం జరిగిందని, దానికి కూడా అతని నుంచి ఎలాంటి సమాధానం రాలేదని, చివరగా నవంబర్ 6న మూడోసారి లిఖిత పూర్వక నోటీసు పంపానని,అయినా అతను మొండికేయడంతో నవంబర్ 12న లీగల్ నోటీస్ పంపడం జరిగిందని తెలిపారు. పదేళ్లు జనరల్ సెక్రటరీగా కొనసాగిన బసవపున్నయ్య పూర్తిగా సంఘం వ్యతిరేక చర్యలకు పాల్పడడమే కాకుండా గత పదేళ్లుగా సంఘం ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన లెక్కలు చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. అందుకే అతనిపై క్రమశిక్షణ చర్యల కింద అతనిని సంఘం నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగిందని, అదే విధంగా రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసినందున రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేసి, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. బసవపున్నయ్యకు టీడబ్ల్యూజే ఎఫ్ సంఘంతో ఎటువంటి సంబంధం లేదని, అతనిని ప్రధాన కార్యదర్శిగా గానీ, సంఘం సభ్యుడిగా గానీ పరిగణించవద్దని వారు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

## పది పై పరేషాన్ ఆ టీచర్లకు పరీక్షే

**హైదరాబాద్ :** పదో తరగతి పరీక్షలు జిల్లాలోని ప్రైవేట్ ఉపాధ్యాయులకు సవాల్‌గా మారాయి. ప్రతి సబ్జెక్టులో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ఆదేశాలు జారీచే స్తున్న తరుణంలో టీచర్లు సతమతమవుతున్నారు. తరగతి గదిలో పాఠాలు బోధిస్తుండడంతోపాటు విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత వారితో ఫోన్‌లో మాట్లాడడం, సందేహాలను నివృత్తి చేయడం లాంటివి చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు కొన్ని రోజుల క్రితం విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చి 27 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో అటు పాఠశాలలో, ఇటు ఇంటిలో విద్యార్థులపై టీచర్లు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించారు. సబ్జెక్టుల్లో ఫెయిలైతే చర్యలు పదో తరగతి పరీక్షలు విద్యార్థుల కంటే వారికి పాఠాలు బోధించే టీచర్లకే సవాల్‌గా మారినట్లు కనిపిస్తోంది. ఇందుకు పలు పాఠశాలల్లో యాజమాన్యాలు పెడుతున్న కండీషన్లే ఉదాహరణగా నిలుస్తున్నాయి. సబ్జెక్టుల్లో వందశాతం పాస్‌కావడంతో పాటు విద్యార్థులు బైకి బై మార్కులు సాధించేందుకు కృషి చేసిన టీచర్లకు ప్రత్యేక బహుమతులు ఇస్తామని, వేతనాల పెంపు కచ్చితంగా చేస్తామని హామీ ఇస్తున్నారు. విద్యార్థులు ఫెయిలైతే అందుకు బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. ప్రైవేట్ టీచర్లకు ఆయా యాజమాన్యాలు జారీ చేసిన హెచ్చరికల మాదిరిగానే విద్యాశాఖాధికారులూ సర్కారు ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు. పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

# అక్రమ నిర్మాణాల నేలమట్టం

**హైదరాబాద్ :** ఎన్నిసార్లు చెప్పినా వినరు.. మాకెవరు అడ్డురాగలరు అన్నట్లుగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను, నీటి వనరుల ఆక్రమణకు ప్రయత్నిస్తుంటారు. అధికారుల అండదండలు ఉన్నాయన్న ధీమాతో.. చట్టాలను ఏమాత్రం లెక్కచేయకుండా అక్రమ కట్టడాలను నిర్మిస్తుంటారు. ఇటువంటి వాటిని అధికారులు ఉపేక్షించరు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై ఉక్కుపాదం మోపుతూ.. తాజాగా రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు భారీగా కూల్చివేతలు చేపట్టారు. తెలంగాణలో ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడేవారిపై రెవెన్యూ అధికారులు తమ దూకుడును పెంచారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన కూల్చివేతలు ఈ తీవ్రతను తెలియ జేస్తున్నాయి. కాప్రా తహసీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో పలు సర్వే నెంబర్లలోని అక్రమ కట్టడాలను పోలీస్ పహారా మధ్య నేలమట్టం చేశారు. సర్వే నెం. 376, 377, 293, 202, 203/1, 710, 421, 812 వంటి కీలకమైన ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలను జేసీబీల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ.. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని సర్కారు భూముల్లో ఎలాంటి కొత్త నిర్మాణాలు చేపట్ట రాదని.. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రమేష్, సత్యనారాయణ, జవహర్ నగర్ ఎస్సైలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. కూకట్‌పల్లి నల్ల చెరువులో ఉద్రిక్తతమరోవైపు.. కూకట్‌పల్లిలోని నల్ల చెరువు పరిరక్షణలో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న గుడిసెలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఈ కూల్చివేత సందర్భంగా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ గుడిసెలను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కూలుస్తున్నారంటూ స్థానికులు హైడ్రా అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. తాము దళితులమని.. గత 50 ఏళ్లుగా ఇదే కాలనీలో నివాసం ఉంటున్నామని.. ఇది తాత ముత్తాతల నుంచి వస్తున్న ప్రభుత్వ భూమి అని.. ఇది ప్రభుత్వా నికి సంబంధించి కాదనీ స్థానికులు ఆందోళనకు దిగారు. తమ భూములను లాక్కుంటే ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది నల్ల చెరువులో కూల్చివేతల భయంతో బుచ్చమ్మ అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ.. హైడ్రా సిబ్బందిని నిలదీశారు. అయితే.. స్థానికుల ఆందోళన ఉన్నప్పటికీ.. భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా అధికారులు కూల్చివేత కొనసాగించి.. గుడిసెలను తొలగించారు.



## కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో జరిగిన దీక్షా దివస్ వేడుకల్లో మాజీ మంత్రి , ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి, జయశంకర్ సార్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుడూ. .అహిం సా మార్గంలో గాంధీ దేశానికి స్వాతం త్ర్యం తీసుకొచ్చారు. ప్రత్యేక రాష్ట్రం తీసుకు రావడం ఒక చరిత్ర. 1969 లోనే తెలం గాణ ఉద్యమం పురుడుపోసుకుంది . 2001లో కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటై న బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ ఏర్పడిం దన్నారు. తెలంగాణ సాధించాలనే సంకల్పం, చిత్తశుద్ధితో కేసీఆర్ పోరాడా రు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మన రాష్ట్రం తెలంగాణ సాధించుకోవాలనే తపనతో కేసీఆర్ పోరాడారు. కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు. కేసీఆర్ పుణ్యంతోనే అనేకమందికి పదవులు వరించాయని%ా% అవి కేసీఆర్ భిక్ష అని అన్నారు. కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండి. కేసీఆర్ నిర్మించిన సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ సెంటల్, ప్రగతి భవన్‌లో ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌ది. పేదల ఆకలి తీర్చాలని అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభిస్తే.. ఇందిరా క్యాంటీన్లుగా మార్చారు. కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పేరుతో పంచుతుంది. మీరు ఇప్పుడు ఎక్కిన గద్దెలు, పదవులు కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండని హితవు పలికారు.

# తెలంగాణకు చరిత్ర కేసీఆర్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 :** తెలంగాణ చరిత్ర కేసీఆర్ అని, దానిని ఎవరు చెరపలేరని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో శనివారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు కూడా కీలక పాత్ర పోషించారన్నారు. నాడు కేసార్ తెచ్చిన తెలంగాణ వల్లే నేడు ఎంతో మంది నాయకులు ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవిస్తున్నారని అది కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాల న్నారు. కేసీఆర్ లేని తెలంగాణ ఎవరూ చూడలేరన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీసీలను మోసం చేసి రిజర్వేషన్లకి అడ్డుపడ్డారని దమ్ముంటే ఎంపీటీసీ ఎన్నికలకైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని, అందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అంకుటిత దీక్ష వల్లే మనకు తెలంగాణ వచ్చిందన్నారు. ఎంతోమంది నాయకులు తెలంగాణ కోసం కష్టపడినా చివరికి సాధించలేకపోయారని, కానీ అది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. కేసీఆర్ తెలంగాణ తీసుకురావడం వల్లే ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నారని, లేకుంటే ఇలాంటి పదవులు వచ్చేవా అని ఆయన ప్రశ్నించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వర్‌రావు, హరిప్రియ, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఉద్యమం, తెలంగాణ సాధన గురించి ప్రస్తావించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో భద్రాచలం ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, పాల్వంచ నాయకులు మంతపురి రాజు గౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, కాంపెల్లి కనకేశ్, సింధు, తపస్వి, సంకుబాపన అనుదీప్, బత్తుల వీరయ్య, పొగరు రాజశేఖర్, నవతన్, మాజీ ఎంపీపీలు సోనా, బాధావత్ శాంతి, అరుణ పాల్గొన్నారు.



## డాక్టర్‌ను ట్రాప్ చేసిన సైబర్ కేటుగాళ్లు రూ.14 కోట్లు స్వాహా

**హైదరాబాద్, నవంబర్ 29:** సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. సైబర్ మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ పని తాము చేసుకుపో తూనే ఉన్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్‌లను, కొత్త లింక్‌లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్.. సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగొట్టుకున్నాడు. వివరాల్లోకి వెళ్లితే. మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయంటే ఎవరు ఊరుకుంటారు చెప్పండి. అలాగే డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు దారాదత్తం చేశాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు.

# దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ పరీక్షలు చేస్తే నిజాలన్నీ బయటకు వస్తయ్

**హైదరాబాద్, నవంబర్ 29:** దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ టెస్ట్ చేస్తే హిల్ట్ పాలసీలో నిజాలన్నీ బయటకు వస్తయ్ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హిల్ట్ పాలసీపై చర్చకు రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరిన బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూర్తి ఆధారాలతో శనివారం పలు ఫైల్స్‌తో మీడియా పాయింట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చర్చల కోసం ఏర్పాట్లు చేసి మంత్రి కోసం నిరీక్షించారు. ఈ సందర్భంగా కొంత సేపు హైడ్రామా చోటు చేసుకుంది. రూ. 6.30లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రాత్రికి రాత్రే ప్రభుత్వం జీవోను తీసుకువచ్చిందని.. చెప్పినట్లుగానే రుజువు చేసేందుకు అసెంబ్లీలో ఫైల్స్‌కు తీసుకువచ్చానన్నారు. అయితే, చైర్లకు వేసిన మంత్రుల ఫ్లేర్లను అసెంబ్లీ సిబ్బంది తొలగించారు. దాంతో ఉత్తమ్, భట్టి ఎప్పుడు వస్తారో కనుక్కొని చెప్పాలని సిబ్బందికి చెప్పగా. తమకు సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులకు అవగాహన లేదని చెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తే చర్చకు రాలేదని విమర్శించారు. భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కూడా ఎవరూ రాలేదన్నారు. సబ్ కమిటీ వేస్తే మినిట్స్, దాని విషయాలు బయటప ఎట్టారా? అంటూ ప్రశ్నించారు. దుష్ట చతుష్టయం (భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి) లై డిటెక్టర్ టెస్టులు చేస్తే అవే నిజాలు బయటకు వస్తాయన్నారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తే ఎవరూ రాలేదన్నారు. గతంలో ఇండస్ట్రియల్ కోసం కేటాయించిన భూములను మాయం చేస్తున్నారని.. గతంలో ఎవరికి అలకేట్ చేశారో వాళ్లకే దారాదత్తం చెయ్యడం వెనక ఉద్దేశం ఏంటో ప్రభుత్వం చెప్పాలన్నారు. స్వార్థం కోసం లక్షల కోట్ల ప్రభుత్వ ధనం కొల్లగొడుతున్నారని.. కేంద్ర అధిష్టానానికి కమిషన్ ఇవ్వడం కోసమే ఈ స్కామ్‌కు తెరలేపారని.. దీనిపై బీజేపీ పోరాడుతుందన్నారు. నిజంగా ప్రభుత్వం ప్రజల మేలు కోరేదైతే రూ. 6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ. 5వేల కోట్లకు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే దొంగలా ఎందుకు జీవోను తీసుకువచ్చారని నిలదీశారు. సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటే సిఫారసు ప్రకారం ఎందుకు ముందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రజలు ఆవాసాలు ఏర్పరచుకుంటే.. అక్కడ ఉన్న కెమికల్ వ్యర్థాల కారణంగా ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారని.. ప్రజాస్వామ్యంలో చర్చకు తావివ్వకుండా ప్రజల ఆస్తి కొల్లగొట్టడం అప్రజాస్వామికమన్నారు. హిల్ట్‌పై ఛాలెంజ్ చేస్తే ఎందుకు చర్చకు ఒక్క వ్యక్తి రాలేదని.. అంటే తప్పు ఒప్పుకున్నట్లేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలపై ప్రశ్నించాలని రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కోరారు.




## ఐబొమ్మలన్నీ అక్కడి నుంచి తీసుకున్నవే గుట్టు విప్పేసిన రవి

**హైదరాబాద్:** ఐబొమ్మ రవి రెండో విడత కస్టడీ ముగిసింది. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడించాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు.. కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు.

# నేడు భారత్, దక్షిణాఫ్రికా తొలి వన్డే

## రాంచీ వేదికగా జరగనున్న మొదటి మ్యాచ్

## వన్డే సిరీస్‌లో సత్తా చాటాలని భావిస్తోన్న భారత్

రాంచీ: టెస్ట్ సిరీస్‌లో ఘోరంగా ఓడిపోయి దాదాపు అయిదారు దశాబ్దాల చెత్త రికార్డులను ఖాతాలో వేసుకున్న టీమిండియా వన్డే సిరీస్‌లో సత్తా చాటాలని భావిస్తోంది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతం గంభీర్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ కోసం రెండు జట్లు సిద్ధంగా ఉన్నాయి. వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ నవంబర్ 30, 2025న రాంచీ వేదికలో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. టెస్ట్ సిరీస్ ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని క్రికెట్ ప్రేమికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకు కారణంగా దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్ళు జట్టులో ఉన్నారు. కనుక వన్డే సిరీస్ కోసం అభిమానులు చూస్తున్నారు. పటిష్ట టీమిండియా వన్డే సిరీస్ లో సఫారీలపై నెగ్గుతారని సంకేతాలు కనిపిస్తున్నాయి. భారత్, దక్షిణాఫ్రికా మధ్య మొదటి వన్డే రాంచీలో స్టేడియం కాంప్లెక్స్‌లో ఆదివారం నాడు జరగనుంది. అయితే స్టేడియానికి వెళ్లి చూడలేని వారు హాయిగా ఇంట్లో కూర్చుని లైవ్ స్ట్రీమింగ్, టీవీ ప్రసార ఆప్షన్లు ఉన్నాయి. వాటి గురించి క్రికెట్ అభిమానులు తెలుసుకోవాలి. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో రాణించిన సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. దీంతో అభిమానుల చూపులన్నీ వాళ్లపైనే ఉండనున్నాయి. ఈ ఇద్దరూ బ్యాటింగ్‌లో రాణిస్తే, జట్టుకు భారీ స్కోర్ ఖాయం. సౌతాఫ్రికాపై విరాట్ గత రికార్డులు బాగుండడం, రోహిత్ శర్మ భీకర ఫామ్‌లో ఉండడం భారత్‌కు కలిసొచ్చే అంశాలు. ఇక రెగ్యులర్ కెప్టెన్ శుభమన్ గిల్, శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమయ్యారు. మహమ్మద్ షమి, బుమ్రా, సిరాజ్ లాంటి సీనియర్ పేసర్లలో ఒక్కరూ లేకుండా ఒక పెద్ద జట్టుతో భారత్ వన్డే సిరీస్ ఆడుతుండడం చాలా ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సౌతాఫ్రికాను భారత యువ పేసర్లు ఏ మేరకు కట్టడి చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.కెప్టెన్ గిల్ గైర్హాజరులో సీనియర్ ఆటగాడు %ఖూ% రాహుల్ జట్టును నడిపించనున్నాడు. రోహిత్‌కుతో యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. తర్వాత విరాట్ రానున్నాడు. తిలక్ వర్మ, రిషభ్ పంత్, %ఖూ% రాహుల్‌తో పటిష్ఠ బ్యాటింగ్ లైనప్ ఉంది. మరో సీనియర్ రవీంద్ర జడేజాకు తుది జట్టులో చోటు ఖాయం కాగా, అతడికి తోడు మరో ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్ లేదా నితీశ్ కుమార్ రెడ్డిని ఎంచుకునే అవకాశం ఉంది. వన్డేలేలో కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ రికార్డ్ మెరుగ్గానే ఉంది. ఇప్పటిదాకా 12 మ్యాచ్‌ల్లో టీమ్ఇండియాకు రాహుల్ నాయకత్వం వహించాడు. అందులో 8 వన్డేల్లో భారత్ గెలిచింది. మరో నాలుగింట్లో ఓడింది. ఓవరాల్‌గా విన్నింగ్ పర్సెంటేజీ 67 శాతంగా ఉంది.సీనియర్లకు లేకపోవడంతో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణకు తొలి వన్డేలో ఛాన్స్ దక్కే ఛాన్స్ ఉంది. మరి ఈ యువ ఆటగాళ్లు అనుభవజ్ఞులైన సఫారీ బ్యాటర్లకు ఎలా కళ్లెం వేస్తారో చూడాలి. ఒకరకంగా చెప్పాలంటే ఈ పేస్ త్రయానికి మాత్రం సౌతాఫ్రికా సిరీస్ కఠిన పరీక్ష కానుంది. టెస్టు సిరీస్ గెలిచిన ఉత్సాహంలో ఉన్న సఫారీలు వన్డే సిరీస్‌లోనూ సత్తాచాటాలని పట్టుదలతో ఉన్నారు. కెప్టెన్ బవుమా, మార్క్రమ్, రికిల్‌టన్, డికాక్, డేవిడ్ బ్రెవిస్, బ్రీట్జ్‌కేలతో బ్యాటింగ్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తోంది.



కార్బిన్ బాష్, మార్కో యాన్సెన్ వంటి నాణ్యమైన ఆల్‌రౌండర్లు ఉండగా స్పిన్ భారం కేశవ్ మహారాజ్ మోయనున్నాడు. స్టార్ పేసర్లు రబాడా, నోకియా దూరమైన నేపథ్యంలో ఎంగిడి నేతృత్వంలోని బౌలింగ్ దళం ఎంతమేర రాణిస్తోందో చూడాలి. నెమ్మదిగా ఉండే రాంచీ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం లేదు. టాస్ గెలిచిన జట్టు తొలుత బౌలింగ్ తీసుకునే అవకాశం ఉంది. కాగా టీమిండియా, దక్షిణాఫ్రికా మధ్య రాంచీ వేదికగా జరగనున్న మొదటి వన్డే మ్యాచ్ జియోహాట్‌స్టార్ యాప్, జియో హాట్‌స్టార్ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేయనున్నారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఎప్పటిలాగే, మ్యాచ్‌ని చూడటానికి అభిమానులు జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ కలిగి ఉండాలి. టీవీలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ చూడాలనుకునే వారు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో మ్యాచ్ లైవ్ చూడవచ్చు. టాస్ ఆట ప్రారంభానికి 30 నిమిషాల ముందు, అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు. టాస్ తర్వాత భారత్, దక్షిణాఫ్రికా జట్ల ప్లేయింగ్ %శ×% ప్రకటిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు డే అండ్ నైట్ వన్డే ప్రారంభం కానుంది. వాస్తవానికి భారత్‌లో సిరీస్ కనుక ఉదయం వేళ నుంచి సాయంత్రం వరకు మ్యాచ్ ఉంటుందని ఆశించిన ఫ్యాన్సుకు నిరాశే ఎదురవుతోంది. భారత్, దక్షిణాఫ్రికా వన్డే సిరీస్: పూర్తి స్క్వాడ్‌లు భారత్ పూర్తి ఆటగాళ్లు- రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (కెప్టెన్), తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్ దక్షిణాఫ్రికా పూర్తి ఆటగాళ్లు – టెంబా బావుమా (కెప్టెన్), ఓట్నీల్ బార్ట్‌మన్,మాథ్యూ బ్రీట్జ్‌కే, ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రమ్, కార్బిన్ బోష్, డెవాల్డ్ బ్రెవిస్, నాండ్రే బర్గర్, క్వింటన్ డి కాక్, రూబిన్ హెర్మన్, కేశవ్ మహారాజ్, టోనీ డి జోర్జీ, మార్కో జాన్సెన్, లుంగి ఎంగిడి,

# స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసిన ముంబై ఇండియన్స్

## మహిళా ప్రీమియర్ లీగ్ కోసం భారీ కసరత్తు

రెండుసార్లు మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, మహిళా ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం ఒక స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసింది. వేలానికి ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ముంబై ఇండియన్స్, వేలంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ అమెలియా కెర్ కోసం ఏకంగా రూ.3 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. పాత ఆటగాళ్లైన షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్ మళ్లీ జట్టులోకి రావడంతో ముంబై జట్టు మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ యజమాని నీతా అంబానీ, తాము గతేడాది జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నవంబర్ 27) జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ వేలం గురించి మాట్లాడిన ముంబై ఇండియన్స్ సహ-యజమాని నీతా అంబానీ, వేలం రోజు చాలా ఉత్సాహంగా, కొన్నిసార్లు టెన్షన్‌గా కూడా గడిచిందని అన్నారు. 2025లో ఛాంపియన్‌గా నిలిచిన జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయడమే తమ ప్రధాన వ్యూహమని ఆమె వెల్లడించారు. కీలకమైన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వేలంలో అమెలియా కెర్ తిరిగి జట్టులోకి రావడం అలాగే షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్, సజన సజీవన్, సంస్కృతి గుప్తా వంటి నలుగురు భారతీయ ప్లేయర్లు మళ్లీ రావడం ముంబై ఇండియన్స్‌కు పెద్ద బలం అని ఆమె అన్నారు. అంతేకాకుండా రాహిలా ఫిర్దౌస్, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ వంటి యువ ప్రతిభావంతులతో పాటు, పూనమ్ ఖేమ్నార్, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, నికోలా కేరీలను కూడా ముంబై ఇండియన్స్ ఫ్యామిలీలోకి స్వాగతించారు. ముంబై ఇండియన్స్ జట్టు ఇప్పటికే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు, నాట్ సైవర్-బ్రంట్, హేలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి కమలిని వంటి ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. వేలంలో ఇటీవల టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన అమెలియా కెర్, ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ తిరిగి రావడం



కోర్ టీమ్‌ను మరింత పటిష్టం చేసింది. ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా న్యూఢిల్లీలో జరిగిన వేలానికి హాజరై, వేలం టేబుల్‌పై వ్యూహాలను రచించడంలో కీలక పాత్ర పోషించారు. వేలంలో తన అనుభవం గురించి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "నేను మొదట్లో కొంచెం కంగారు పడ్డాను, కానీ మేము ప్రణాళిక చేసిన విధానం, అందరి భాగస్వామ్యం నాకు చాలా బాగా నచ్చింది. నీతా అంబానీ ఎప్పుడూ జట్టుకు సపోర్టుగా ఉండి మాకు అండగా నిలుస్తారు. మా పాత సహచరులలో ఎక్కువ మందిని మేము తిరిగి పొందాము. ఇది ఆ ఆటగాళ్లపై జట్టుకు ఉన్న నమ్మకాన్ని చూపుతుంది" అని అన్నారు. ముంబై ఇండియన్స్ విజయాలలో సైకా, సజన, సంస్కృతి వంటి ఇండియన్ ప్లేయర్లు కీలక పాత్ర పోషించారు. వారు టోర్నమెంట్‌లో ఎదుగుతున్న స్టార్ ప్లేయర్‌లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ జట్టు.. అనేక ప్రపంచ కప్‌ల విజేత అయిన నికోలా కేరీ, యువ ఫాస్ట్ బౌలర్ మిల్లీ ఇల్లింగ్‌వర్త్ అనే ఆస్ట్రేలియన్ జోడీని కూడా తమ జట్టులో చేర్చుకుంది. అలాగే యంగ్ ఇండియన్ టాలెంటుకు సపోర్ట్ ఇచ్చే తమ విధానానికి అనుగుణంగా, భారతీయ ఆల్‌రౌండర్‌లు నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ్‌లను కూడా కొనుగోలు చేసింది. వీరిద్దరూ తొలిసారి డబ్ల్యూపీఎల్ లో ఆడనున్నారు.

# 9 ప్రపంచ రికార్డుల ముంగిట కోహ్లి

క్రికెట్ ప్రపంచంలో కింగ్ కోహ్లీగా ప్రఖ్యాతి గాంచిన విరాట్ కోహ్లీకి నవంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సౌతాఫ్రికా సిరీస్ చాలా కీలకం కానుంది. ఇది కోహ్లీకి కేవలం ఒక సాధారణ సిరీస్ కాదు, ఏకంగా తొమ్మిదికి పైగా అరుదైన ప్రపంచ రికార్డులను తన ఖాతాలో వేసుకునే అద్భుతమైన అవకాశం. అత్యంత వేగంగా 28,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేయడం నుంచి, ఒకే ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించడం వరకు%జా% ఈ సిరీస్‌లో విరాట్ కొట్టే ప్రతి పరుగు చరిత్ర సృష్టించనుంది.విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో 51 సెంచరీలతో, టెస్టుల్లో 51 సెంచరీలు సాధించిన సచిన్ టెండూల్కర్ రికార్డుతో సమంగా ఉన్నాడు. ఈ సిరీస్‌లో విరాట్ కేవలం ఒక్క సెంచరీ సాధిస్తే, వన్డేల్లో 52 సెంచరీలు పూర్తి చేసుకుంటాడు. తద్వారా అతను ఏ ఒక్క ఫార్మాట్‌లో అయినా అత్యధిక సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా నిలిచి, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమిస్తాడు. ఈ అరుదైన రికార్డు కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కూడా కోహ్లీ ముందున్నాడు. విరాట్ 28,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేయడానికి 327 పరుగులు మాత్రమే అవసరం. రాబోయే 23 ఇన్నింగ్స్‌లలో విరాట్ ఈ పరుగులు చేస్తే, అత్యంత వేగంగా 28,000 పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా సచిన్ టెండూల్కర్ రికార్డును కూడా బద్దలు కొట్టే అవకాశం ఉంది. అలాగే, ప్రస్తుతం విరాట్ ఖాతాలో 27,673 అంతర్జాతీయ పరుగులు ఉన్నాయి. అతను కేవలం 344 పరుగులు చేస్తే, శ్రీలంక దిగ్గజం కుమార సంగాక్కర (28,016 పరుగులు)ను అధిగమించి, సచిన్ టెండూల్కర్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన రెండవ బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు.ఈ సిరీస్‌లో విరాట్ సౌతాఫ్రికాపై, భారత గడ్డపై కూడా అనేక ప్రత్యేక రికార్డులు సాధించే అవకాశం ఉంది. కేవలం ఒక సెంచరీ సాధిస్తే, సౌతాఫ్రికాపై 6 వన్డే సెంచరీలు చేసిన ప్రపంచంలోనే ఏకైక బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు. అలాగే, గెలిచిన మ్యాచ్‌లలో మరో 14 పరుగులు చేస్తే, సౌతాఫ్రికాపై భారత్ విజయాలలో 1000 వన్డే పరుగులు చేసిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టిస్తాడు. %ఖాజుచీూ%



(సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలపై గెలిచిన వన్డే మ్యాచ్‌లలో అత్యధిక పరుగులు చేసిన ప్రపంచ రికార్డుకు కేవలం 16 పరుగులు దూరంలో మాత్రమే ఉన్నాడు.స్వదేశంలో ఒక 50o స్కోరు సాధిస్తే, భారత గడ్డపై వన్డేల్లో అత్యధిక 50o స్కోర్లు చేసిన రికార్డును సొంతం చేసుకుంటాడు. అంతేకాకుండా, ఒక హాఫ్ శతకం సాధిస్తే, దేశీయ మైదానాల్లో 100 హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్న ఏకైక ఆటగాడిగా అరుదైన మైలురాయిని చేరుకుంటాడు.

# ఆయుష్ మాత్రే సిక్సర్ల వర్షం

2025-26 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ 2025-26) లో భాగంగా జరిగిన ఎలైట్ గ్రూప్ A మ్యాచ్‌లో విదర్భ, ముంబై జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముంబై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన విదర్భ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై కేవలం 17.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ముంబై తరపున అద్వితీయ సెంచరీ చేసిన ఆయుష్ మాత్రే ఈ విజయానికి ప్రధాన రూపశిల్పి అయ్యాడు. మ్యాచ్ ప్రారంభంలో, టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన విదర్భ తొలి వికెట్‌కు 115 పరుగులు జోడించడం ద్వారా మంచి ఆరంభాన్ని ఇచ్చింది. అథర్వ టైడే 64 పరుగులు, అమన్ మొఖడే 61 పరుగులు సాధించారు. అయితే, ఈ ఇద్దరు ఆటగాళ్లు అవుట్ అయిన తర్వాత ఆరుగురు బ్యాట్స్‌మెన్ రెండంకెల స్కోరును చేరుకోకపోవడంతో విదర్భ ఇన్నింగ్స్ కుప్పకూలింది. ఒకప్పుడు 200 కంటే ఎక్కువ స్కోరు




చేసిన విదర్భ చివరికి 192 పరుగులకే ఆలౌట్ అయింది.ఈ భారీ స్కోరును ఛేదించే క్రమంలో, 18 ఏళ్ల ఆయుష్ మాత్రే ముంబై తరపున చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. ఆయుష్ మాత్రే కేవలం 53 బంతుల్లోనే అజేయంగా 110 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో, ఆయుష్ మాత్రే 8 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. అతను కేవలం ఫోర్ల ద్వారా 80 పరుగులు చేశాడు.ఆయుష్ మాత్రేతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా 30 బంతుల్లో 35 పరుగులు చేశాడు. అదే సమయంలో, శివమ్ దూబే 19 బంతుల్లో 205.26

# టెస్ట్ క్రికెట్‌కు బుమ్రా దూరంగా ఉండాలి

## మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సూచన

టెస్ట్ ఫార్మాట్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉండాలని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సూచించాడు. రెడ్ బాల్ క్రికెట్ కంటే వైట్‌బాల్ ఫార్మాట్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడిన బుమ్రాకు వన్డే సిరీస్ నుంచి విశ్రాంతినిచ్చిన సంగతి తెలిసిందే. అప్‌కమింగ్ టీ20 సిరీస్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.తాజాగా బుమ్రా గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఏబీ డివిలియర్స్‌తో మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నాకు బుమ్రాతో మంచి రిలేషన్ ఉంది. ప్రస్తుతం నేను అతని దగ్గరగా ఉండి ఉంటే.. బుమ్రాకు ఒకటే మాట చెప్పేవాడిని. పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ప్రాధాన్యతమివ్వాలని సూచించేవాడని. మరీ అవసరమైతే తప్ప టెస్ట్ క్రికెట్ ఆడవద్దని సలహా ఇచ్చేవాడిని. కానీ అతనికి సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడటం అంటే చాలా ఇష్టమనే సంగతి నాకు తెలుసు. అతను వీలైనంత కాలం టెస్ట్ క్రికెట్ ఆడటానికే మొగ్గు చూపుతాడు. అది సవాల్‌తో కూడుకున్న విషయం అని కూడా తెలుసు.జస్‌ప్రీత్ బుమ్రా టీ20 క్రికెట్ ఆడాలి. అతను అర్థరహిత వన్డేలు ఆడాలని నేను కోరుకోవడం లేదు. టెస్ట్‌లు.. అది కూడా విదేశాల్లో జరిగే మ్యాచ్‌ల్లోనూ అతను ఆడాలని కోరుకుంటున్నా. టీమిండియా సొంతగడ్డపై ఆడుతున్నప్పుడు ఇతర ఫాస్ట్ బౌలర్ల సేవల్ని ఉపయోగించుకోవాలి.'



# నా మాట ముక్కుసూటిగా ఉంటుంది బాలకృష్ణ పవర్ ఫుల్ స్పీచ్




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో 'అఖండ 2: తాండవం' ఒకటి. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిదే. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్, పోస్టర్లు అన్నీ అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఇప్పుడు ఈ ప్రమోషన్స్ లో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ వేదికగా మాసివ్ తాండవం టీజర్ రిలీజ్ చేశారు. ఇందులో బాలయ్య లుక్స్, గెటప్, డైలాగ్స్, తమన్ బీజీఎమ్ హైలెట్ అయ్యాయి. అతను చెడుతో పోరాడడు, దానిని నాశనం చేస్తాడు అంటూ వచ్చిన నిమిషం నిడివి ఉన్న ఈ వీడియో అలరిస్తోంది. ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుకను శుక్రవారం కూకట్ పల్లిలో నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. "దైనందన కార్యక్రమాల్లో పడిపోయి నిత్యవసర వస్తువులతో పాటు సినిమాను కూడా ఎంచుకున్నాడు ప్రేక్షకుడు. అలాంటి సినిమా బాగుండాలి.. చలనచిత్ర పరిశ్రమలో ఉన్న పెద్దలు దీని గురించి ఆలోచించాలి. సినిమాకు భాష తేడా గానీ, ఆడమగ తేడా లేదు. కొన్ని తప్పులు చేసాను.. అప్పుడు తెలుసుకున్నాను ఆత్మను పట్టుకోవాలని. నన్ను అర్థం చేసుకునే దర్శకులతో పని చేస్తున్నాను. అది కూడా మీ కోసమే. మంచి సినిమా చేయాలి. 2021లో అఖండ ఇచ్చారు.. ప్రపంచం అంతా భయపడుతున్న సమయంలో అఖండ సినిమాను విడుదల చేసారు.. థియేటర్‌కే రారు అన్నపుడు ఆ సినిమాను ఘనవిజయం అందించారు. మంచి సినిమా వస్తే ఎప్పుడూ ఆదరిస్తారని అఖండతో నిరూపించారు. శివుడి తోడుగా చెప్తున్నాను.. ఆ త్రినేత్రుడి వీక్షణ సృష్టి నాలోకి వచ్చింది.. ఆయన త్రిశూలం నా ఆయుధానికి శక్తి శౌర్యమే ఉంటుంది.. మీరే చూస్తారు రేపు సినిమా. బోయపాటి శ్రీనుతో సినిమా చేయాలనుకుంటే మూడే నిమిషాలు మాట్లాడుకుంటాం. మాది సినిమా కాదు.. యజ్ఞం. నటన అంటే అరవడం, ఏడవడం కాదు.. యాక్టింగ్ అంటే ఇంకో ఆత్మలోకి ప్రవేశించడం. నేను పాదరసం లాంటోన్ని.. దేనికైనా ఛాలెంజ్. నా మాట ముక్కుసూటిగా ఉంటుంది.. ఎన్నో పండగలు చేసుకోబోతున్నాం ఈ సినిమాకు.. అన్ని ప్రాంతాల్లో కూడా. అప్పుడు అందరూ రండి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు. మొన్న యుపీ సిఎం యోగి ఆదిత్యనాథ్ గారిని కలిస్తే 15 నిమిషాలు చూసి అభినందించారు. సనాతన ధర్మం గురించి చాలా బాగా చెప్పారన్నారు. సనాతన ధర్మం శక్తిని, పరాక్రమాన్ని చూపించాం ఈ సినిమాలో. ఛత్రపతి శివాజీ సైన్యంలో కూడా అఘోరాలు ఉండేవాళ్లు. సరిహద్దును కాపాడటానికి సైనికులు ఉంటే.. ధర్మాన్ని కాపాడటానికి ఉన్నవాళ్లే అఘో రాలు. బాలయ్య సినిమా అంటే ఉగాది పచ్చడి.. అన్ని ఉండాలి. థమన్ ఈ సినిమాకు బలం. అఖండలో పిల్లలు, ప్రకృతి జోలికి వస్తే దేవుడు ఆవహిస్తాడు.. ఇవన్నీ మితిమీరితే మనిషే దైవాన్ని ఆవహించుకుంటాడు.. ఇదే ఈ సినిమా కథ. విజయాలకు పొంగిపోను.. అపజయాలకు .. నా అభిమానులు నా వెన్నంటే ఉన్నారు. జీవహింస చేయకండి.. ఫ్యాన్స్ మీకే చెప్తున్నాను. వాటికి కూడా జీవించే హక్కు ఉంటుంది." అని అన్నారు.

# అతడితోనే నా ఫస్ట్ కిస్



ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా రాజు వెడ్స్ రాంబాయి. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ చిన్న సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ టాక్ తో సత్తా చాటుతుంది. ఇందులో కథానాయికగా నటించి అందరి దృష్టిని ఆకర్షించింది తేజస్వి రావు. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అట్రాక్షన్ హీరోయిన్?గా ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. రాజు వెడ్స్ రాంబాయి.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా. ఇందులో రాంబాయి పాత్రలో నటించి అందరి దృష్టిని ఆకర్షించిన హీరోయిన్ తేజస్వి రావు. సహజ సౌందర్యం.. అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. రాజు వెడ్స్ రాంబాయి.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా. ఇందులో రాంబాయి పాత్రలో నటించి అందరి దృష్టిని ఆకర్షించిన హీరోయిన్ తేజస్వి రావు. సహజ సౌందర్యం.. అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. ఇటీవలే కమిటీ కుర్రోళ్లు సినిమాలో మెప్పించింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో మరోసారి అందర్నీ అలరించింది. అంతకు ముందు షార్ట్ ఫిల్మ్, రీల్స్ ద్వారా సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది సెన్సేషన్ అయ్యింది. ఇటీవలే కమిటీ కుర్రోళ్లు సినిమాలో మెప్పించింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో మరోసారి అందర్నీ అలరించింది. అంతకు ముందు షార్ట్ ఫిల్మ్, రీల్స్ ద్వారా సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది సెన్సేషన్ అయ్యింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని.. తన ఫస్ట్ కిస్ గురించి చెప్పింది. ఫస్ట్ క్లాస్ లో తన పక్కన కూర్చొన్న అబ్బాయి ఎరేజర్ కింద పడేశాడని.. అది తీయమని తనను అడిగాడని.. ఎరేజర్ తీద్దామని బెంచ్ కిందకు దిగానని.. అప్పుడు అతడు సైతం బెంచ్ కిందకు వచ్చి బుగ్గ మీద కిస్ చేశాడని తెలిపింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని.. తన ఫస్ట్ కిస్ గురించి చెప్పింది. ఫస్ట్ క్లాస్ లో తన పక్కన కూర్చొన్న అబ్బాయి ఎరేజర్ కింద పడేశాడని.. అది తీయమని తనను అడిగాడని.. ఎరేజర్ తీద్దామని బెంచ్ కిందకు దిగానని.. అప్పుడు అతడు సైతం బెంచ్ కిందకు వచ్చి బుగ్గ మీద కిస్ చేశాడని తెలిపింది. అప్పుడు అది క్యూట్ మూమెంట్ అని.. అప్పటికీ అది కిస్ అని కూడా తనకు తెలియదని తెలిపింది. ప్రస్తుతం తేజస్వి రావు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతుం డగా.. నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. అసలు ఫస్ట్ క్లాస్ లోనే ఇలాంటి ఘటన జరిగిందా.. ? అది ఇంకా గుర్తుందా అంటూ రియాక్ట్ అవుతున్నారు. అప్పుడు అది క్యూట్ మూమెంట్ అని.. అప్పటికీ అది కిస్ అని కూడా తనకు తెలియదని తెలిపింది. ప్రస్తుతం తేజస్వి రావు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతుండగా.. నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. అసలు ఫస్ట్ క్లాస్ లోనే ఇలాంటి ఘటన జరిగిందా.. ? అది ఇంకా గుర్తుందా అంటూ రియాక్ట్ అవుతున్నారు. తేజస్వి రావు.. షార్ట్ ఫిల్మ్ ద్వారా పాపులర్ అయిన ఈ అమ్మాయి.. కమిటీ కుర్రోళ్లు సినిమాతో వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో కథానాయికగా ప్రశంసలు అందుకుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. తేజస్వి రావు.. షార్ట్ ఫిల్మ్ ద్వారా పాపులర్ అయిన ఈ అమ్మాయి.. కమిటీ కుర్రోళ్లు సినిమాతో వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో కథానాయికగా ప్రశంసలు అందుకుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది.

# నాగచైతన్య ఎలాంటి వాడనేది అప్పుడే తెలుసుకున్నాను!



అక్కినేని ఫ్యామిలీ అంటే బయటి నుంచి చూస్తే పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఫోటో ఫ్రేమ్. నాగార్జున, అమల, చైతన్య, అఖిల్%ఆ% నలుగురూ కలిసి నవ్వుతూ, ఫెస్టివల్స్ సెలబ్రేట్ చేసుకుంటూ, ఒకరికొకరు సపోర్ట్ చేస్తూ ఉంటారు. కానీ ఆ ఫోటో ఫ్రేమ్ వెనుక ఎంతో భావోద్వేగ గాయం, గిల్ట్, సమయం, ప్రేమ ఉందనేది అక్కినేని అమల ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. అమల నాగచైతన్య గురించి మాట్లాడుతూ.. 'చైతన్య చిన్నతనం నాకు అంతగా తెలీదు. వాళ్ల అమ్మ చెన్నైలో ఉండేది, అతను అక్కడే పెరిగాడు. హైదరాబాద్‌కు కాలేజీ కోసమే వచ్చాడు. చిన్నప్పటి నుంచి కాంటాక్ట్‌లో ఉన్నాం కానీ%ఆ% నిజంగా అతన్ని తెలుసుకున్నది తను పెద్దయ్యి హైదరాబాద్‌లో స్థిరపడ్డాకే!' అని చెప్పుకొచ్చింది. 1990లో నాగార్జున–లక్ష్మి విడాకుల తర్వాత చైతన్య తల్లితోనే చెన్నైలో పెరిగాడు. 1992లో అమలా నాగార్జునతో పెళ్లి చేసుకున్నారు. వారికి 1994లో అఖిల్ పుట్టాడు. 'చైతన్య ఒక లవ్లీ హ్యూమన్ బీయింగ్. అతనిలో వయసును మించిన మెచ్యూరిటీ, జ్ఞానం ఉన్నాయి. అమల మాటల్లో ఒక స్టెప్ మదర్‌గా ఆమె గాయం, గిల్ట్, ఇప్పటి అనుబంధం%ఆ% మూడూ కలిసి వినిపించాయి. కానీ ఆమె ఎప్పుడూ చైతన్యను తన కొడుకు అనే అనుకుంది, అతని సక్సెస్‌కు ఎప్పుడూ చప్పట్లు కొట్టింది. చైతన్య–శోభితా పెళ్లి తర్వాత కూడా ఈ బంధం మరింత దగ్గరయిందని కనిపిస్తోంది.

# మెగా హీరోల సినిమాలతో బిజీగా టాప్ డైరెక్టర్




టాలీవుడ్ ఇప్పుడు భారతీయ సినిమాలో అతి పెద్ద శక్తిగా మారింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప, కల్కి 2898 ఏడీ వంటి సినిమాలతో తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోంది. ఈ పాన్–ఇండియా విజయాలు కేవలం నటీనటులకే కాదు, దర్శకులకూ భారీ ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టాయి. రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ వర్మ, నాగ అశ్విన్ వంటి దర్శకుల పేరు ఇప్పుడు దేశవ్యాప్తంగా బ్రాండ్‌లా మారింది. వారి స్టోరీ టెల్లింగ్, టెక్నికల్ బ్రిలియన్స్, భారీ విజువల్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఫలితంగా తెలుగు దర్శకులు ఇప్పుడు పాన్–ఇండియా స్థాయిలో అత్యంత డిమాండ్‌లో ఉన్న టాలెంట్‌గా ఎదిగారు. స్టార్? హీరోల సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు. అయితే టాలీవుడ్‌లో ఒక డైరెక్టర్ డైరీ చాలా ఆసక్తికరంగా ఉంది. ఆ డైరీలో మెగా ఫ్యామిలీ హీరోల పేర్లతో మాత్రమే 2030 వరకు దాదాపు పదేళ్ల షెడ్యూల్ ఇప్పటికే లాక్ అయిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ మధ్య రెండు నుంచి మూడేళ్ల గ్యాప్‌తో, ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ టెంప్లేట్‌ను అనుసరిస్తూ, ఈ దర్శకుడు మెగా ఫ్యామిలీతో దీర్ఘకాలిక బాండ్ ఏర్పరచుకున్నాడు. ఇంతకీ ఎవరా డైరెక్టర్?? లెక్కల మాస్టారుగా పేరుగాంచిన దర్శకుడు సుకుమార్? .2018లో రామ్ చరణ్‌తో మొదలైన సుక్కు–మెగా బంధం రంగస్థలం ద్వారా పాన్–ఇండియా గుర్తింపు సాధించింది. ఆ తర్వాత అల్లు అర్జున్‌తో పుష్ప: ది రైజ్ (2021), పుష్ప 2: ది రూల్ (2024) సిరీస్ ద్వారా భారతీయ సినిమా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. ఇప్పుడు మూడు కొత్త ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. రామ్ చరణ్‌తో కొత్త చిత్రం మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం, రంగస్థలం కంటే భారీ స్థాయిలో తెరకెక్కనుంది. అల్లు అర్జున్‌తో పుష్ప 3: రాంపేజ్ 2027లో షూటింగ్ ప్రారంభం, స్టోరీ రెడీ అయ్యిందని టాక్?. అల్లు అర్జున్‌తో మరో ఒరిజినల్ స్క్రిప్ట్ పుష్ప సిరీస్ తర్వాత వరుసగా రెండో ప్రాజెక్ట్ చేయనున్నారని తెలుస్తోంది. ఈ విషయంపై మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, 'సుకుమార్? డైరీలో మెగా హీరోల ప్రాజెక్టులు దాదాపు పదేళ్ల పాటు లాక్ అయ్యాయి. ప్రతి స్క్రిప్ట్ ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టిస్తుంది' అని క్లారిటీ ఇచ్చారు. అంటే మరో ఐదేళ్లు మెగా అభిమానులు వరుస విజయాలు సెలబ్రేట్? చేసుకునేందుకు రెడీ అయిపోవచ్చన్నమాట!

# ఒక్క కిస్‌కు కోటిరూపాయలు అందుకున్న బ్యూటీ

సినిమాల్లో రొమాంటిక్ సీన్స్, లిప్ లాక్ సీన్స్ అనేవి చాలా కామన్ అయ్యాయి. ఒకప్పుడు సినిమాలో రొమాంటిక్ సీన్స్ కనిపిస్తే ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇప్పుడు సినిమాలో అవి తప్పని సరిగా ఉంటున్నాయి. ఏ కంటెంట్ సినిమా అయినా సరే లిప్ లాక్స్, రొమాంటిక్ సీన్స్ అనేవి చాలా కామన్ అయ్యాయి.. అయితే ఓ హీరోయిన్ లిప్ లాక్ సిన్ కోసం ఏకంగా కోటిరూపాయలు అందుకుందట. ఒక్క కిస్ సీన్ కోసం ఆమెకు ఏకంగా కోటి రూపాయిలు ఇవ్వడానికి నిర్మాతలు కూడా ఓకే చెప్పారట. అప్పటిలో ఆ వార్త పెద్ద చర్చమశనీయం అయ్యింది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరు.? ఎందుకు ఆమెకు కోటి రూపాయిలు ఆఫర్ చేశారు ది చూద్దాం.! ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్‌లాంటి స్టార్ హీరోలతో సినిమాలు. ఇప్పుడు ఆఫర్స్ కోసం ఎదురుచూపులు బాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు అగ్ర హీరోయిన్లుగా కొనసాగినవారిలో మాధురీ దీక్షిత్ ఒకరు. ఈ అందాల ముద్దుగుమ్మను దేశవ్యాప్తంగా అభిమా నులున్నారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ఇండస్ట్రీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఇప్పుడు బుల్లితెరపై సందడి చేస్తుంది. ఈ క్రమంలో తాజాగా మాధురీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఆమె ఓ సినిమాలో చేసిన లిప్ లాక్ సీన్ ఖరీదు గురించి నెట్టింట చర్చ జరిగింది. రూ. 5 కోట్లు పెడితే.. రూ. 60 కోట్ల కలెక్షన్లుఒక్క సినిమా కూడా చేయలేదు కానీ ఊపేస్తోంది.. సోషల్ మీడియా సెన్సేషన్ ఈ భామ1988లో థియేటర్లలో సూపర్ హిట్ అయిన దయావన్ సినిమాలో వినోద్ ఖన్నా, మాధురీ దీక్షిత్ జంటగా నటించారు. ఇందులో హీరోహీరోయిన్లు మధ్య ఓ లిప్ లాక్ సీన్ ఉంది. ఈ సన్నివేశం అప్పట్లో పెద్ద రచ్చ చేసింది. ఎందుకంటే అప్పటికే మాధురీ స్టార్ హీరోయిన్ కూడా. అలాంటి అగ్ర కథానాయిక ఏ కారణంతో ముద్దు సీన్ లో నటించాల్సి వచ్చిందా అని సందేహాలు వ్యక్తమయ్యాయి. గతంలో దీని పై స్పందించిన మాధురీ ఆసక్తికర వియాలను పంచుకున్నారు. "నేను ఆ సన్నివేశంలో నటించాల్సి ఉండకూడదు. ముఖ్యమైనది కాకపోయినా సరే ఆ సీన్ పెట్టారనిపిస్తుంది. నేను దానికి నో చెప్పి ఉండాల్సింది. " అని చెప్పుకుకొచ్చారు. ఈ సినిమాలో నటించేందుకు మాధురీ దీక్షిత్ భారీ మొత్తంలో అప్పట్లోనే కోటి రూపాయాల రెమ్యునరేషన్ ఇచ్చారని.. అందుకే ఆమె నో చెప్పలేకపోయిందని టాక్ వినిపించింది. ఈ సన్నివేశంతోపాటు.. లిప్ లాక్ చేసినందుకు ఆమెకు అప్పట్లోనే కోటి రూపాయాలు ఇచ్చారని సమాచారం. అప్పుడు ఇదే విషయం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమా తర్వాత ఆమె ఇకపై కిస్ సీన్స్ చేయకూడదని ఫిక్స్ అయ్యారట.



# 12వ వారం హైడ్రామా కెప్టెన్సీ టాస్క్‌లో తీవ్ర ఘర్షణలు భావోద్వేగాలు



బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్ 12వ వారం ముగింపు దశకు చేరుకుంది. ఓవైపు ఈ వారం ఎలిమినేషన్‌పై ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తి నెలకొనగా, మరోవైపు కెప్టెన్సీ కోసం హౌజ్‌మేట్స్ మధ్య జోరుగా పోరు సాగుతోంది. కెప్టెన్ పదవి కోసం ఇమ్మాన్యుయెల్, సంజనా, దివ్య, రీతూ, కళ్యాణ్, డీమాన్ పవన్ పోటీలో నిలిచారు. టాస్క్ ప్రారంభమైన వెంటనే హౌజ్‌మేట్స్ మధ్య పలు విభేదాలు చోటు చేసుకున్నాయి. సంజనా%–%రీతూ, రీతూ%–%దివ్య మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. తనను టాస్క్ నుంచి తప్పించిన రీతూకు సంజనా కౌంటర్ ఇస్తూ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు హౌజ్ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. మరోవైపు పవన్ తనను పోటీ నుంచి బయటకు నెట్టాడని భావించిన ఇమ్మాన్యుయెల్ ఫైర్ అయ్యాడు. ఈ వారం టాస్క్ హౌజ్‌లో భావోద్వేగాలు, గందరగోళాలు, హీట్ లెవెల్స్ అన్నీ పీక్స్‌లో కనిపించాయి. చివరకు కెప్టెన్సీ రేసులో డీమాన్ పవన్, కళ్యాణ్ మాత్రమే మిగిలారు. వీరిద్దరికీ "రోడ్డు నిర్మాణం" టాస్క్ ఇచ్చారు. కంకర, ఇసుకతో గుంతలు పూడ్చే ఈ కఠినమైన టాస్క్‌లో పవన్ తీవ్రంగా అలసిపోయాడు. ఇసుక మోయడంలో ఒత్తిడి పెరగడంతో పవన్‌కు వెన్నునొప్పి తీవ్రంగా పెరిగి టాస్క్‌ను పూర్తిచేయలేని స్థితికి చేరుకున్నాడు. పవన్ అలా బాధపడుతుండడం చూసి రీతూ చౌదరీ భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకుంది. పవన్ కోలుకోవాలని దేవుడిని ప్రార్థించడం, అతనిపై చూపిన ఆందోళన సోషల్ మీడియాలో కూడా చర్చగా మారింది. ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఇక పవన్, రీతుల రిలేషన్‌పై సంజనా చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే, పవన్‌పై రీతూ చూపుతున్న కేర్ హౌజ్‌లో ఆమెను హైలైట్‌గా మార్చింది. ఒకవైపు విమర్శలు ఎదుర్కొంటూనే మరోవైపు తన ఆటతో, భావోద్వేగాలతో రీతూ ప్రేక్షకుల మద్దతు పొందుతోంది. క్రమంగా స్ట్రాంగ్ కంటెస్టెంట్‌గా ఎదుగుతోందని పలువురు భావిస్తున్నారు. ప్రస్తుతం హౌజ్‌లో తనూజ, కళ్యాణ్, డీమాన్ పవన్, ఇమ్మాన్యుయెల్, రీతూ చౌదరీ, సంజనా, భరణి, సుమన్ శెట్టి, దివ్య ఉన్నారు. వీరిలో రీతూ తప్ప మిగిలిన వారందరూ నామినేషన్‌లో ఉన్నారు. ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉండే అవకాశం ఉందని సమాచారం. దివ్య ఎలిమినేట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సీజన్ 9లో 12వ వారం పూర్తవుతున్న ఈ సమయంలో బిగ్ బాస్ హౌజ్‌లో గేమ్, భావోద్వేగాలు, వ్యూహాలు మరింత ఆసక్తికరంగా మారాయి

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567